**పత్రికాప్రకటన** **కాకినాడ, ఆగస్టు 11, 2020.**

జిల్లాలో తీరప్రాంత ప్రదేశాలలో సాగరమాల ప్రాజెక్టు ద్వారా వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ డి మురళీధర్ రెడ్డి తెలిపారు.

మంగళవారం కేంద్ర ప్రభుత్వం షిప్పింగ్ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో సాగరమాల ప్రాజెక్టు చైర్మన్ శారద ప్రసాద్ దేశంలో ఉన్న 77 తీరప్రాంత జిల్లాల కలెక్టర్లు,రాష్ట్ర స్థాయి అధికారులతో జూమ్ యాప్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ డి మురళీధర్రెడ్డి ఆయన క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ సాగరమాల ప్రాజెక్టు ద్వారా పోర్టులు అభివృద్ధి చేయడంతోపాటు మౌలిక సదుపాయాల కల్పన, ఫిషింగ్ హార్బర్ లు అభివృద్ధి , ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు ఏర్పాటు, టూరిజం ప్రాజెక్టులు అభివృద్ధి, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు, ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ మరియు సముద్రాన్ని జీవనాధారంగా చేసుకుని జీవిస్తున్న లక్షలాది మత్స్యకార కుటుంబాలకు మేలు చేకూర్చే విధంగా వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా లో తీర ప్రాంతం అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. తొండంగి మండలంలో జిఎంఆర్ గ్రూప్ సంస్థ ఒక పోర్టు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా రాష్ట్ర మారిటైన్ బోర్డు రూ.100 కోట్ల లతో యాంకరేజ్ పోర్టు అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఉప్పాడ వద్ద రూ.350 కోట్ల తో కొత్తగా ఒక ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని త్వరలోనే టెండర్ల ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుందని సాగరమాల ప్రాజెక్టు చైర్మన్ శారదా ప్రసాద్ కు జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్.ఇ పోర్టు జి వి. రాఘువరావు, జెడి మత్స్యశాఖ పి. కోటేశ్వరరావు, డిఐపిసీ జి.ఎం బి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )